# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్  సంపుటి : 1  సంచిక : 19  శుక్రవారం 30- 8-2024  పేజీలు : 4  వెల రూ.- 3



## విలేఖరులు కావలెను...


మన వెలుగు  తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి,  వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954




## హైడ్రా పేరుతో
# అవినీతికి పాల్పడితే ఖబర్దార్



డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తామని సిఎం హెచ్చరిక

విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు

అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా నజర్

హైదరాబాద్,ఆగస్ట్29 **మనవెలుగు**

హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల

మిగతా 2లో



## హరీష్ రావుది చీప్ పాలిట్రిక్స్

- మూసీ అక్రమాలు కూలిస్తే అభ్యంతరామ
- ఎన్ కన్వెన్షన్ కూలిస్తే మీకెందుకు బాధ
- హరీష్ రావు తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

2లో



## 'అది దేవుడి నిర్ణయమే':

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

2లో

## రేవంత్ ప్రభుత్వం
# మరో సంచలన నిర్ణయం

ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు

దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత

సిఎం రేవంత్ సోదరుడి ఇంటికీ నోటీసుల అతికింపు

హైదరాబాద్,ఆగస్ట్29 **మనవెలుగు**

: చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం

- మిగతా 2లో పేజిలో





## కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం

- సిఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు
- సిఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- ఓటుకునోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం

వివరాలు 2లో

# హైడ్రా కోరలు మరింత పదను

మరిన్న అధికారాల అప్పగింత దిశగా ప్రభుత్వం

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతి కుమారి



హైదరాబాద్,ఆగస్ట్29 **మనవెలుగు**

:ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో

మిగతా 2లో

## తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత
# గుండెలకు హత్తుకున్న కెసిఆర్

ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

గజ్వేల్,ఆగస్ట్29 **మనవెలుగు**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమెఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ



మిగతా 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 ఆగష్టు 2024

## ఏపీ జలవనరులశాఖ సలహాదారుగా కన్నయ్య నాయుడు.. ఉత్తర్వులు జారీ

అమరావతి: జలవనరులశాఖ మెకానికల్ విభాగం సలహాదారుగా కన్నయ్య నాయుడుని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల హైడ్రాలిక్ గేట్లు, హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ విషయాల్లో ఆయన సలహాదారుగా ఉంటారు.ఇటీవలే తుంగభద్ర ప్రాజెక్టు గేట్ ఏర్పాటు ప్రక్రియలో కన్నయ్య నాయుడు కీలకపాత్ర పోషించారు. ఏపీలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్ల విషయమై ప్రభుత్వం ఆందోళనలో ఉంది. ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు సహా గేట్ల నిర్వహణ విషయంలో కన్నయ్య సలహాలను ప్రభుత్వం స్వీకరించనుంది. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ బిగింపునకు కన్నయ్య అందించిన సేవలను గుర్తించి ఇటీవలే సీఎం చంద్రబాబు సన్మానించారు.

## హరీష్ రావుది చీప్ పాలిటిక్స్

హైదరాబాద్,ఆగస్ట్29 సీఎం రేవంత్ రెడ్డిది చిట్ చాట్ కాదని.. చీప్ చాట్ అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావుది చిట్ చాట్ కాదని.. సోది చాట్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చీప్ పాలిటిక్స్‌కు హరీష్ రావు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ అక్రమ కట్టడాలు కూల్చేస్తే బీఆర్ఎస్ నేతలకు వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. చెరువును అక్రమంగా ఆక్రమించి హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతను హరీష్ రావు స్వాగతిస్తున్నారా లేదా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా నిబంధల ప్రకారమే నడుస్తోందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా స్టేట్ పాలిటిక్స్‌లో హైడ్రా హాట్ టాపిక్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు, కుంటలు అక్రమణలకు గురి కాకుండా.. ఇప్పటి వరకు కబ్జాకు గురిన వాటిని రక్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రా దూకుడుగా పని చేస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేల మట్టం చేస్తోంది. సామ్యానులు, సెలబ్రెటీలు అనే తేడా లేకుండా కట్టడాలు ఇల్లీగల్ అనే తేలితే చాలు ఘటన స్థలంలో వాలిపోయి.. అక్రమ కట్టడాలను కూల్చి పడేస్తున్నారు హైడ్రా అధికారులు, సిబ్బంది. దీంతో హైడ్రా అధికార, ప్రతిపక్షాల మధ్య డైలాగ్ వార్‌కు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది.

## అక్రమ కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు

అమరావతి,ఆగస్ట్29(:అక్రమంగా కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత హెచ్చరించారు. ముంబయి సినీ నటి కాదంబరి జత్వాని కేసుపై ఆమె స్పందించారు. నటి కాదంబరి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కేసుపై విచారణ జరుగుతుందన్నారు. దర్యాప్తు కోసం ఓ మహిళా అధికారిని నియమించామని హోంమంత్రి అనిత తెలిపారు. ఓ అమ్మాయికి జరిగిన అన్యాయానికి న్యాయం చేస్తామన్నారు. కేసులో ఎంతటి వారున్నా చట్టపరంగా శిక్షిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని హోంమంత్రి పేర్కొన్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసి సొంత పనులకు ఉపయోగించుకున్నారని తెలిపారు. ఎక్సైజ్ విభాగాన్ని పూర్తిగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. దిశా పోలీస్ స్టేషన్లు ను మహిళా పోలీస్ స్టేషన్లుగా మార్చామని హోంమంత్రి పేర్కొన్నారు.

సర్క్యూట్ హౌస్ లో వినాయక చవతి ఉత్సవాల అనుమతిపై సింగల్ విండో పోర్టల్‌ను హోంమంత్రి అనిత ప్రారంభించారు.

## చంద్రబాబూ ఎందుకీ కొనుగోలు' డ్రామాలు: పేర్ని నాని




గుంటూరు: రాష్ట్రంలో చంద్రబాబు అతిపెద్ద రాజకీయ ఆషాడభూతి.. నమ్మిన వారిని మోసం చేయడం ఆయనకు అలవాటు.. అది ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అంటూ మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు.చంద్రబాబు ఏనాడూ తన సొంత బలంతో గెలవలేదని గుర్తు చేశారు. ఇంకా ప్రలోభాలు, కొనుగోళ్లు చంద్రబాబుకు అలవాటు అని, ఇప్పుడు కూడా యథేచ్ఛగా తమ పార్టీ ఎంపీలను కొనుగోలు చేశారని, అది చూస్తుంటే ఆయనపై జాలి కలుగుతోందన్నారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా తమ పార్టీ చెక్కుచెదరదని, తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ని ఏమీ చేయలేరని పేర్ని నాని స్పష్టం చేశారు.ఆ భయం చంద్రబాబును వెంటాడుతోంది..వైఎస్ జగన్ తనకు రాజకీయంగా అడ్డు పడతారన్న భయం చంద్రబాబును వెంటాడుతోందని, అందుకే 2011 నుంచి ఆయనను రాజకీయాల నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని పేర్ని నాని తెలిపారు.

## 'అది దేవుడి నిర్ణయమే':

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

బెంగళూరు : అక్రమాస్తుల కేసులో కోర్టు నిర్ణయాన్ని దేవుడి నిర్ణయంగా భావిస్తా. నేను కోర్టు తీర్పు, దేవుణ్ణి నమ్ముతాను' అని కర్ణాటక డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అక్రమాస్తుల కేసులో డీకే శివకుమార్‌కు ఊరట లభించింది

డీకే శివకుమార్ విచారణను కొనసాగించాలంటూ సీబీఐ, బీజేపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్‌లు కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు బుధవారం కొట్టి వేసింది.

# హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే ఖబర్దార్

(మొదటి పేజి (తరువాయి)

పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదా రులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్

బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం.

చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.

# రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజి (తరువాయి)

చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది. పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది.

హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు.

స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటున్న ఇంటికి నోటీసులను అంటించి షాక్ ఇచ్చారు. తప్పు చేస్తే సోదరుడైనా వదిలేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి ఉంటున్న అ÷-దదె ఇల్లు, కార్యాలయం దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. మొత్తానికి రేవంత్ సర్కార్ ఎవ్వరినీ వదిలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైడ్రా నోటీసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. తన ఇల్లు ఐఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే కూల్చేయండని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. '2015లో మాదాపూర్ లోని అమర్‌సొసైటీలో ఇల్లు కొన్నాను.. కొనుగోలు సమయంలో చెరువు పరిధిలో ఉందనే సమాచారం లేదు. అలావుంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదు' అని తెలిపారు.

కాగా.. దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా అధికారులు నోటీసులు జారీ చేశారు. నెలలోగా అక్రమ కట్టడాలు కూల్చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని నాలాలు, చెరువులను కబ్జాల నుంచి కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా కమిషన్ ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నగరంలో నాలాలను కబ్జా చేసి కట్టిన పలు కట్టడాలను అధికారులు కూల్చేసిన సంగతి తెలిసిందే.

## కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం

న్యూఢిల్లీ,ఆగస్ట్29 ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురి తమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది.

## తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత



(మొదటి పేజి (తరువాయి)

స్వాగతం పలికారు.

కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్శలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

## హైడ్రా కోరలు మరింత పదను



పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఏంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు.

## జిల్లాలో నిషేధిత గుడుంబా స్థావరాలపై ఏకకాలంలో ఆకస్మిక దాడులు


**- 27 లీటర్స్ గుడుంబా స్వాధీనం,133 లీటర్ల జాగిరి నెలమట్టం**
**- 17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు**



రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 29 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా తయారి స్థావరాలపై గురువారం ఉదయం పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక టీమ్ లు గా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులు నిర్వహించగా పట్టుబడిన133 లీటర్ల జాగిరి నేలమట్టం చేయడం జరిగింది.27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని 17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడమనేది చట్ట వ్యతిరేకమైన చర్య, గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరం అని, అది తయారు చేసే విధానం నిబంధనలకు పూర్తి విరుద్ధమని అందులో ఆరోగ్యా నికి హాని చేసే యూరియా,
మురికి నీరు పటిక బెల్లం వాడడం వలన ఆరోగ్యానికి విపరీతమైన హాని చేస్తుందని , తాగే వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు.కానీ కొంతమంది ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్ల వద్ద,పంట పొలాల వద్ద,అటవీ ప్రాంతంలలో కలుషిత నాటుసారా తయారు చేస్తూ విచ్చలవిడిగా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఉన్నారనీ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చీటింగ్ కు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- సిరిసిల్ల టౌన్ సి.ఐ కృష్ణ**



రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్ ( 28 ) అనే వ్యక్తి సిరిసిల్లలోని సాయినగర్ కు చెందిన బుట్టం పద్మ తల్లిదండ్రులకు సంబంధించిన భూమిలో బోరు వేసేందుకు తనకు అధికారులు తెలుసని పద్మ తల్లిదండ్రుల వద్ద డబ్బులు తీసుకొని పనిచేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ /ఎస్టీ పెడతానని ,చంపుతానంటూ బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన తుమ్మ విజయ్ పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. పెద్దూర్ కి చెందిన తుమ్మ విజయ్ అనే వ్యక్తి ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకుని తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని వారితో ఏమైనా పనులు ఉంటే చేసి పెడుతా అని నమ్మించి ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని నమ్మించి ప్రజల వద్ద డబ్బులు తీసుకొని పనిచేయకుండా ఉంటూ తిరిగి డబ్బులు అడిగితే నేను ఎస్సీ అని ఎస్సీ/ఎస్టి కేసు పెడతామని ఇంతటితో ఆగకుండా ఇచ్చిన డబ్బులు అడుగుతే చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నాడని విజయ్ కి సంబంధించిన బాధితులు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయలని సి.ఐ తెలిపారు.

## తిరుమల తరహాలో వేములవాడలో నిత్యాన్నదానం




వేములవాడ, ( మన వెలుగు ) ఆగస్టు 29 : వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో తిరుమల తరహాలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పర్యటించారు. స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ గోదాం, కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్నదాన సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు ముందుకొచ్చి, సహకరించాలని కోరారు.రాజన్న ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తు న్నారని తెలిపారు. సహకార సంఘాలు రాజకీయా లకతీతం గా రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రుణమాఫీకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైనవారికి తప్పకుండా రుణమాఫీ అమలుచేస్తామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 59 వేల మంది రైతులకు 444 కోట్లు రుణమాఫీ అయిందని వెల్లడించారు. ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమల్లోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటిదాకా 1400 మంది భక్తులు దర్శించుకోగా, దాదాపు రూ. 15 లక్షల ఆదాయం సమకూరిందని చెప్పారు.

# విద్యార్థిని విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పొక్సో యాక్ట్ లపై అవగాహన కలిగి ఉండాలి

- **లైంగిక దాడులు అరికట్టడంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఎంతగానో ఉపయోగపడుతుంది**
- **జిల్లాలో ఇప్పటి వరకు 65 పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు**
- **వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 29 : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు "పొక్సో పై చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలో గల నిర్మలా ఉన్నత పాఠశా లలో బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,ఫోక్సో చట్టం గురించి,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురిం చి,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ ల వలన కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ శాఖ విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్న రు.విద్యార్థిని విద్యార్థులకు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ "పొక్సో పై చైతన్యం" పేరుతో జిల్లాలో ఉన్న అన్ని పాఠశా లలో ,కలశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయ డం జరుగుతుందని, జిల్లాలో ఈ రోజు వరకు 65 పాఠశాల లు, కళాశాలలో పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిం చడం జరిగిందన్నారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని,తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్నారులు తమకు ఇంట్లో,పాఠశాలలో, వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్తన,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి నిర్భయం గా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు




తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్క రించుకోవాలని, నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యల ను చెప్పుకున్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతా మని,మహిళలు, విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపర మైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజాం,షీ టీం ఏ. ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది రమాదేవి, ప్రియాంక, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా ఐసిపిఎస్ సిబ్బంది సఖి సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ విధులు ఆటంకపరిచిన ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

- **నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించిన డి.జే యజమానిపై కేసు నమోదు, డి.జే సీజ్**
- **పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు**
- **సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అరేపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఆపడానికి వెళ్లిన పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఐదుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రీమాండ్ తరలించడం జరిగిందని డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు

ఈనెల 23వ తేదీన ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని అరెపల్లి గ్రామంలో అనుమతి లేకుండా డి.జే నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం రాగ పెట్రోలింగ్ వీధిలో ఉన్న ఏ. ఎస్.ఐ సతీష్ కుమార్ బ్లూ కోల్ట్ సిబ్బందిని తీసుకొని అరెపల్లి గ్రామం వెళ్లి డీజే ఆపమని చెప్పగా ఆరెపల్లి కి చెందిన బుర్ర సూర్య గౌడ్,బుర్ర స్వామి ,చరణ్ లు, సిరికొండ గ్రామానికి చెందిన నీలం మహిపాల్ యాదవ్, రేపాక కు చెందిన పోతు గంటి సంజయ్ లు అందరూ కలిసి ఇక్కడి నుండి వెళ్ళిపో ము మీరు ఏం అన్న చేసుకోండి అని డ్యూటీ లో ఉన్న సిబ్బం ది పైకి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఇక్కడి నుండి వెళ్లిపోండి డ్యూటీ లో ఉన్న ఏ. ఎస్.ఐ మరియు సిబ్బందిని నెట్టి వేయడం జరిగింది.ఇట్టి సంఘటన మీద ఏఎస్ఐ సతీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సూర్య, స్వామి, చరణ్, మహిపాల్, సంజయ్ లను అరెస్ట్ చేసి గురువారం రిమాండ్ కి తరలించడం జరిగిందని, అంతే కాక నిబంధనలకు విరు ద్ధంగా కేశనపల్లి గ్రామానికి చెందిన చిట్యాల హరీష్ డీజే పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడం వలన హరీష్ పై కేసు నమోదు చేసి డి.జే సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన , విధులలో ఉన్న పోలీస్ అధికారుల,
సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో డి.జే లను అనుమతి లేదు అని నిబంధనలకు విరుద్ధంగా డి జే నిర్వహిస్తే డి.జే సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బిజెపి నేతలు బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్**

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 29 : సెప్టెంబర్ ఒకటి నుండి ప్రారంభమయ్యే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాష సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ పిలుపునిచ్చారు. బిజెపి కరీంనగర్ ఒకటవ పట్టణ ఇన్చార్జి, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు పై కార్యశాల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని ,2014 తర్వాత దాన్ని వెనక్కి నెట్టిందని వ్యాఖ్యా నించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించ డానికి ప్రధాన కారణం క్యాడరేనని, బిజెపి క్యాడర్ బేస్డ్ పార్టీ అని , వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.2014 లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు.పార్టీ కొత్త సభ్యత్వ నమోదులో పార్టీ నేషనల్ చీఫ్ మొదలుకొని పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యులంతా పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంటారన్నారు. అలాగే సన్నాక సమావేశాలు, వర్క్ షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు తో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం



తగిన కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జాడి బాల్ రెడ్డి , టౌన్ వన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి, . కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, జిల్లా నాయకులు ఎడమ సత్యనారాయ ణ రెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , ధర్మారపు వెంకట స్వామి, వడ్నాల కోటేశ్వర్,టౌన్ వన్ కో కన్వీనర్లు కొమ్మెర రవీందర్ రెడ్డి, జానపట్ల స్వామి, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కైలాస నవీన్, బోయిన శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ ప్రెసిడెంట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శుక్రవారం 30 ఆగస్టు 2024

# పాస్‌పోర్టులో సాంకేతికి సమస్య

## సెప్టెంబర్ 2వరకు సేవల నిలిపివేత

హైదరాబాద్,ఆగస్ట్29 దేశ వ్యాప్తంగా గురువారం నుంచి సెప్టెంబర్ 2 వరకు పాస్‌పోర్టు సేవలకు అంతరాయం ఏర్పడనుంది. నిర్వహణ, సాంకేతిక కారణాలతో పాస్‌పోర్టు సేవలు నిలిచిపోతాయని ఆర్‌పీవో స్నేహజ తెలిపారు. అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేసినట్లు ఆమె వెల్లడించారు. దరఖాస్తుదారులకు నేరుగా సంక్షిప్త సమాచారం పంపామని వెల్లడించారు.




సెప్టెంబర్ 2 నుంచి యథావిధిగా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆర్‌పీవో పేర్కొన్నారు.

# నేటి నుండి జిల్లాల్లో భారీ వర్షాలు



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 29 :బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశ ముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.దీని ప్రభావంతో రాష్ట్రంలో శు క్రవారం నుండి 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురువచ్చని అంచనా వేసింది.

పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల ౼, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమ కొండ,సిద్దిపేట జిల్లాల్లో వర్షా లు పడొచ్చని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది.

# గురుకులాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది

## ఎక్స్ వేదికగా మండిపడ్డ హరీష్ రావు




హైదరాబాద్,ఆగస్ట్29: కేసీఆర్ హయాంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం వల్ల మసకబారుతున్నాయని ఎక్స్ వేదికగా హరీష్ రావు ఫైర్ అయ్యారు. మీ పాలన ఎలా ఉందొ చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతుల కల్పణపై తక్షణమే చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి దవాఖానల పాలవుతుంటే ఏం చేస్తున్నా వంటూ ప్రశ్నించారు. గత 8 నెలల్లో 500 మందికిపైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే బాధ్యుడని చెప్పారు. 'మొన్న మెదక్ జిల్లాలోని రామాయంపేట గురుకుల పాఠశాలలో 12మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి. నిన్న నల్లగొండ జిల్లాలోని కొండభీమనపల్లి గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్.?, పాముకాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేస్తున్నావ్.? కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్?. గత 8 నెలల కాలంలో 500 మంది పైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి,

విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివి. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనం. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టు. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టు.' అంటూ ట్వీట్ చేశారు.

# మల్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 29 : ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండా లని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా మల్యాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధి తులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చునని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్క డికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల




నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచిం చారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%వా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్



రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్య క్రమంలో డిఎస్పీ రఘు చంధర్,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మల్యాల సిఐ రవి ,ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి


రంగారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 29 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమా యత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థా యిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసా రథి జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ... వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనం తరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసన సభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వ కుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేం దుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాల ని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుం దన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరిం చడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించు కోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలిం చి ఓటరు



జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిట ర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్ర త్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధన లపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహ ణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాత ంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచిం చారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలిం గ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ తమరి సూచనలను పాటిస్తూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహనతో సర్వం సిద్దం చేస్తామని తెలిపారు. ఓటరు జాబితా రూప కల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, కందుకూర్ ఆర్డీఓ సూరజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనుషుల మధ్య చిచ్చు పెట్టిన మటన్ కర్రీ

నిజామాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 29 : నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రంలో మటన్ కర్రీ మనుషుల మధ్య చిచ్చు పెట్టింది. మండల కేంద్రంలో జరిగిన ఓ వివాహ వేడుకలో మటన్ కర్రీ కోసం గొడవపడిన ఘటన లో 19 మంది పై పోలీస్ కేసు నమోదు అయ్యేలా తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. వివరాల్లోకి వెళ్తే పెళ్లి కొడుకు తరపు వారికి వివాహ వేడుక భోజన సమయంలో మాంసం తక్కువగా వడ్డించారని చిన్నపాటి వాదన మొదలైంది. ఈ వాదన కాస్త ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి మాంసం కోసం తలలు పట్టుకునే పగుల గొట్టుకునే స్థాయిలో గొడవ పడడంతో వివాహ వేడుక కాస్త రణ రంగా రంగా మారింది. వివాహ వేడుకలో గొడవ పడి తలలు పగలగొట్టుకున్న 19 మంది పై పోలీసు కేసు నమోదు అవడంతో సుబ్బిగాడి పెళ్లి చావుకి



వచ్చినట్లు వుంది అన్న చందంగా శుభకార్యానికి వెళ్లి పోలీస్ కేసు నమోదు చేయించుకున్నట్లయింది.